19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 07 మే 2025 పేజీలు : 8

## సీఎం రేవంత్ మాటలు ప్రభుత్వ పాలనకు నిదర్శనం

- కరీంనగర్ ఎంపీ ,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 06 :** స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుపాలేమని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు నమ్మకం కోల్పోయేలా ఉందని కరీంనగర్ ఎంపీ ,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో స్థానిక జర్నలిస్టులతో చిట్ చాట్ అనంతరం రాష్ట్రంలోని ప్రభుత్వ విధానంపై సుదీర్ఘంగా మాట్లాడారు.మావోయిస్టుల తో శాంతి చర్చలు చేపట్టే ప్రసక్తి లేదన్నారు. తుపాకులు చేపట్టి హింసా మార్గం తో అనేక మంది నాయకులను, అమాయకులను చంపితే వారితో చర్చలు ఎలా జరుపుతామన్నారు.పహల్గాం కాల్పుల్లో అమాయకులను కాల్చి చంపిన ఉగ్రవాదులకు,ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తుభారత 2లో



# గల్ఫ్ మోసాలకు ఆజ్యం

- సామజిక మాధ్యమాలతో యువతను బురిడీ కొట్టిస్తున్న కేటుగాళ్లు
- ప్రజా ప్రతినిధులను సైతం వదలని వైనం




ఉన్న ఊర్లో సరైన ఉపాధి దొరకకపోవడంతో వృత్తి, ఉద్యోగాలు చేస్తామంటే స్థానికంగా సరైన వేతనాలు లేకపోవడంతో యువత మళ్ళీ గల్ఫ్ దేశాలతో పాటు పలు యూరప్ ఇతర దేశాలపై ఆధారపడుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల సిరిసిల్ల జిల్లాలో ప్రతినెల వేల మందికి పైగా విదేశాలకు వెళ్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న కేటుగాళ్లు ఏజెంట్ల అవతారమెత్తుతున్నారు. బట్లను బురిడీ కొట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

-చురకలు ప్రతినిధి, జగిత్యాల




-వివరాలు 2లో

### కాళేశ్వరం సరస్వతీ

## పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి
- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,విదుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశం
- రివ్యూ మీటింగులో పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఎండోమెంట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 6 :** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళ వారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయం లో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు.సరస్వతీ నదిపుష్కరాలు బృహస్పతి మిథునరాశి ( మిథున రాశి)లోకి ప్రవేశించినప్పటి 2లో

## పసుల వసంతకు ప్రభుత్వ రాయితీలు కల్పిస్తాం

- కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్
- జిల్లా కలెక్టర్ ఎస్పీతో వసంత విషయాన్ని చర్చించిన జువ్వాడి నర్సింగరావు





**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,06 :** చత్తీస్గడ్ కంకేర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి గాంబల్ అలియాస్ మమత అలియాస్ వసంతక్క అక్కడి సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం అక్కడి ప్రభుత్వ ప్రకటన మేరకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు అక్కడ తనకు ఎలాంటి సంబంధాలు కానీ ఇల్లు కూడా లేక పోవడంతో చత్తీస్గడ్ కంకేర్ జిల్లా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ తన స్వస్థలం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ లో ఉంటున్న తన బంధువుల సమాచారం అందజేయగా వారు అక్కడి వెళ్లి ఎస్పీ తో మాట్లాడి కోరుట్ల తీసుకు రావడం జరిగింది. విషయాన్ని తన అక్క కుమారుడు పసుల కృష్ణ ప్రసాద్ ఈ విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావును ఆశ్రయించగా మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ 2లో

## విద్యుత్ ఘాతంతో రెండు గొర్రెలు మృతి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 6 :** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం ఈదురు గాలులకు చెరువు దగ్గర గల పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి పొలాల్లో పడిపోయాయి. కాగా సోమవారం సంపతి ఆశాలు చెందిన రెండు గొర్రెలు మేతకు వెళ్లగా విద్యుత్ తీగలు తగిలి విద్యుత్తాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. పశు పోషకున్ని ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వెల్లుల ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 6 :** మెట్ పల్లి మండలంలోని వెల్లల శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిపినట్లు కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా వివిధ సేవా టికెట్లు అమ్మవారి హుండీ ద్వారా రూ 60848 రాగ మిశ్రమ వెండి 5గ్రాములు వచ్చినట్లు తెలిపారు.మొక్కులు చెల్లించుకునేవడానికి భక్తులు పెద్దఎత్తున తరలి రాగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. దేవాదాయ శాఖ డిప్యూటీ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ, మాత జ్యోతి పాపయ్య ఉన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా శేఖర్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 6 :** బీజేపీ గొల్లపల్లి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చెవుల మద్ది శేఖర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ఉత్తర్వులు జారీచేశారు శేఖర్ గతంలో ఏబివిపి నాయకునిగా విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేశారని పది సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ దళిత మోర్చా మండల అధ్యక్షులుగా చేశారన్నారు. శేఖర్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తన నియామకం పార్టీ కోసం నిబద్ధతతో అంకిత భావంతో పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు ఒక దళిత సామాజిక వర్గానికి ఇప్పటి వరకు ఏ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వలేదని ఒక్క బీజేపీ పార్టీ సామాజిక న్యాయం చేసిందన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన నియోజకవర్గ ఇంచార్జి కన్నం అంజన్న అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ నాయకులు కస్తూరి సత్యం కట్ట మహేష్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి,మెట్ పల్లి, మే 6 :** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి పట్టణ, మండలానికి చెందిన 39 మంది లబ్దిదారులకు మంజూ రైన రూ.10,54,000 విలువ గల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# గల్ఫ్ మోసాలకు అడ్డుకట్ట..

**మొదటి పేజీ తరువాయి....**
సామాజిక మాధ్యమాల ద్వారా.....
ఏ దేశంలో ఏ పని ఉంది? ఎన్ని ఖాళీలు ఉన్నాయి, ఎంత జీతం ఇస్తారనే విషయాలు ప్రస్తావిస్తూ ఓ బ్రోచర్ను తయారు చేస్తూ, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ యువతను మోసం చేస్తున్నారు. తక్షణమ్ పాస్పోర్టుతో వస్తే విదేశాలకు పంపిస్తామని ఏజెంట్లు నమ్మించి అమాయకులను బురిడి కొట్టిస్తున్నారు.

జిల్లాలో ఇటీవలే జరిగిన మోసాలు....
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన దేశెట్టి రాకేష్ ను జగిత్యాలకు చెందిన మల్లికార్జున మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ నిర్వాహకుడు అల్లెపు వెంకటేష్ విదేశాలకు పంపిస్తానని చెప్పి రూ.3లక్షల 50వేల తీసుకొని ఆర్మీనియా దేశానికి పంపించాడు. అక్కడ రాజేష్ ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడి స్వదేశానికి వచ్చాడు. 2025 జనవరిలో మళ్లీ థాయ్లాండ్ పంపిస్తామని చెప్పి అక్కడి ఓ సైబర్ క్రైమ్ ముఠాకు అప్పగించడంతో భారత ఏంబసీ అధికారుల సహాయంతో స్వదేశానికి
చేరుకున్న రాకేష్ జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అల్లెపు వెంకటేష్ పై కేసు నమోదు చేశారు. కంబోడియా దేశానికి ఉపాధి నిమిత్తం వెళ్లిన యువత మోసపోయి అక్కడ సైబర్ నేరగాళ్ల చేతుల్లో చిక్కి చిత్రహింసలకు గురయ్యారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన సాయిప్రసాద్ అనే ఏజెంట్ సిరిసిల్ల జిల్లా పెద్దూరుకు చెందిన శివ అనే యువకుడిని కంబోడియా పంపిస్తానని చెప్పి రూ.1.40లక్షలు తీసుకున్నాడు. 2024 జనవరిలో కంబోడియాకు వెళ్లిన శివ మోసపోయి సైబర్ నేరస్తుల ముఠా చేతిలో బందీగా మారాడు. ఇటీవలే జిల్లా కేంద్రంలోని జంబిగద్దె ప్రాంతంలో ఓ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ఏలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారనే సమాచారంతో జగిత్యాల పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించి ఏజెన్సీ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు లక్ష్మీ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ నుండి ఓ మహిళ ఫోన్ చేసి దుబాయి, థాయిలాండ్, సింగపూర్లో మంచి వేతనంలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి చెప్పగా, ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా అని విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించగా సదరు మహిళ వాగ్వాదానికి దిగింది. దీంతో విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ఎస్పీ ఆశోకక్కుమార్కు ఫిర్యాదు చేయగా లక్ష్మీ మ్యాన్ పవర్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి ఏది...?
విదేశాలకు పంపించే మ్యాన్ పవర్ లైసెన్స్ ఏజెన్సీలు జిల్లాలో పదుల సంఖ్యలో ఉన్న వందలాది మంది సబ్ ఏజెంట్లు జిల్లాలో కార్యకలపాలు నిర్వహిస్తున్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం గల్ఫ్ మ్యాన్ పవర్ ఏజెన్సీలపై దృష్టి పెట్టి పలు సందర్భాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా. విదేశాలకు పంపించే ఏజెంట్లు, ఏజెన్సీలను నియంత్రించలేకపోతున్నారు. లైసెన్సు లేని ఏజెన్సీలు, లైసెన్స్ ఏజెన్సీలు కూడా జిల్లాలో టెలి మార్కెటింగ్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నాయి.
లైసెన్స్ ఏజెన్సీలు ఒక్కో అభ్యర్థిని విదేశాలకు పంపిస్తే రూ.30వేలు తీసుకొని రసీదు ఇవ్వాలని, 18శాతం జీఎస్టి అభ్యర్థి దగ్గర అంటే రూ.5400 కాగా, మొత్తం రూ.35400 తీసుకోవాల్సి ఉండగా ఇష్టానుసారంగా వసూలు చేసి రసీదు కూడా ఇవ్వడం లేదని సమాచారం. ఇమిగ్రేషన్ చట్టం 1983 ప్రకారం లైసెన్స్ ఏజెన్సీలు తమ కింద సబ్ ఏజెంట్లను పెట్టుకోవడానికి వీలులేదు. కానీ లైసెన్స్ మ్యాన్ పవర్ ఏజెన్సీలు సబ్ ఏజెంట్లను నియమించుకొని వారి ద్వారా కార్యకలపాలు చేస్తున్నట్లు తెల్సింది. జిల్లా పలు సందర్భాల్లో లైసెన్స్ ఏజెన్సీలపై కూడా విమర్శలు, ఫిర్యాదులు వస్తున్న సంఘటనలు ఉన్నాయి. జిల్లా యంత్రాంగం జిల్లాలోని లైసెన్స్ మరియు లైసెన్స్ లేని ఏజెంట్లను ఇమిగ్రేషన్ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

**మొదటి పేజీ తరువాయి....**
నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికుల కు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్లు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహిం చేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కళ్యాణం, భద్రాచలం కళ్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాల న్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్లు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలి పారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారని ఆమె తెలిపారు.

**పీఠాధిపతులతో పవిత్ర పుష్కర స్నానం**
సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్లు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ మాటలు ప్రభుత్వ...

**మొదటి పేజీ తరువాయి...** దేశంలో విధ్వంసం కు కుట్ర చేసిన పాకిస్తాన్ దేశానికి కోలుకోలేని పరిస్థితి తప్పకుండా నరేంద్రమోదీ నాయకత్వంలో తీసుకు రావడం ఖాయం అని బండి సంజయ్ తెలిపారు.దేశ ప్రజల రక్షణకు నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు.ఎల్లారెడ్డి పేట జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు తప్పకుండా తనవంతు కృషి చేస్తానని ,ప్రెస్ క్లబ్ కు స్థలం సమకూర్చుకోవాలని ,ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఎం పి లాడ్స్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.బండి సంజయ్ ప్రెస్ మీట్లో ఎల్లారెడ్డి పేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులతో పాటు జిల్లా, మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పసుల వసంతకు ప్రభుత్వ...

**మొదటి పేజీ తరువాయి...** వద్దకు వసంత ను తీసుకెళ్లి తన లొంగుబాటు గురించి వివరించి వసంత జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం గురించి చర్చించి తప్పకుండా వసంత కు జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్, బలిజ రాజారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, పేట భాస్కర్, జిందం లక్ష్మీ నారాయణ, జెట్టి లక్ష్మణ్, దర్శనాల రాజు, వసంత కుటుంబ సభ్యులు పుయ్యాల నర్సయ్య, శోభన్, పసుల హరీష్ పాల్గొన్నారు.

# బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 06 : ప్రపంచ మానవాళికి చరిత్రలో గొప్ప ఆధ్యాత్మిక గురువు గౌతమ బుద్ధుని జన్మదినం వైశాఖ పౌర్ణమి బుద్ధ పూర్ణిమ ఉత్సవం ఈనెల 12వ తేదీన మెట్పల్లి పట్టణ కేంద్రంలో నవయాన్ బుద్ధిష్ట సొసైటీ మెట్పల్లి ,బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా బుద్ధ పూర్ణిమ కరపత్రం ను జగిత్యాల్ జిల్లా కేంద్రంలోని ఆర్ డి ఓ ఆఫీస్ కార్యాలయం వద్ద వివిధ సంఘాల నాయకులతోకలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగవాన్ బుద్ధ పూర్ణిమ జయంతి మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అంబేద్కర్ సంఘాల నాయకు లు బిసి ఎస్టీ సంఘాల నాయకులు మేధావులు దళిత బహుజన ఉద్యమ కారులు కళాకారులు వివిధ సంఘాల మేధావులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు ఈకార్యక్రమంలో దయ్య రఘువీర్ నవయాన్ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షుడు, ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్, దూద తిరుపతి మహారాజ్,లక్పతి , అడ్వకేట్ బిరుదుల లక్ష్మన్, నరేందర్ ఎన్పిఎస్ అధ్యక్షులు,రెవెళ్ళి రవీందర్ బామ్ సెఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ,పి రవీందర్ టీచర్ ,డి రాజయ్య, దుమాల రాజ్ కుమార్ మాజీ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, గుడికందుల మహేష్ అడ్వకేట్, నక్క రమేష్,దళిత సంఘాల నాయకులు గిరిధర్ , విష్ణు ,టి.మహేష్,డి.సతీష్ పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ



చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 06 : మండలం ఆత్మకూరు గ్రామంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.. ఈ సందర్భంగా 63 మంది శిక్షణ పొందిన కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షా కిట్స్ ను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రమాదక ప్రాణాలను ఫణంగా పెట్టి కల్లు తీయడం గొప్ప విషయమని అన్నారు.ఈ రక్షా కవచాలను ప్రతీ కల్లు గీతా కార్మికుడు కచ్చితంగా ఉపయోగించాలని సూచించారు.గీతా కార్మికుల భద్రత కోసం దేశ అత్యున్నత పరిశోధన కేంద్రంలో పరీక్షించిన తరువాతే ఈ రక్షా కిట్స్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు.కల్లు గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సి.ఐ వినోద్ రాథోడ్, జిల్లా బీ.సి సంక్షేమ శాఖ అధికారి సునీత,గౌడ సంఘాల అధ్యక్షులు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కల్లు గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


# మెట్పల్లి మున్సిపాలిటీకి ప్రోత్సాహక నిధులు మంజూరు



చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 06 : ఆస్తి పన్ను వసూలులో భాగంగా మెట్ పల్లి పట్టణంలో 90% పన్ను వసూలు చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను మెట్ పల్లి మున్సిపాలిటీకి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ ప్రోత్సాహక నిధుల క్రింద రూ" 1.50 కోట్లు మంజూరు చేశారు. అందుకుగాను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జువ్వాడి నర్సింగరావు మెట్ పల్లి మున్సిపాలిటీని ప్రత్యేకంగా సందర్శించి మున్సిపల్ కమిషనర్ ని మరియు మున్సిపల్ సిబ్బందిని సన్మానించడం జరిగినది. అనంతరం శ్రీ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మన నియోజకవర్గంలో మెట్ పల్లి మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలులో రాష్ట్రంలో ముందంజలో ఉన్నందుకు సి& డి ఎం ఏ చే ప్రోత్సాహక నిధులు మంజూరు అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇట్టి నిధుల విడుదలకు కారణమైన కమిషనర్ ని, బిల్ కలెక్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాగే కష్టపడి ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెట్ పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని కోరినారు.ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ . టీ మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డి వై ఈ ఈ నాగేశ్వర్ రావు, టి పి ఓ.రాజేంద్రప్రసాద్, నా ఆర్ ఓ మీర్జా అజ్మతుల్లా బెగ్, టిఎంసి శివ , పట్టణ పుర ప్రముఖులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-ఏఎంసి చైర్పర్సన్ గోపికరెడ్డి**



చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 6 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ, కోటిలిం గాల, మొక్కటరావు పేట, ముత్తు నూరు,రాంనూరు, గ్రామాలలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుండాటి గోపికారెడ్డి ప్రభుత్వ విప్, లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లూరి కాంతాకుమారి మండల నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేర కు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ,రైతులకు ఎదురయ్యే సమస్య ల గురించి తెలుసుకోవడం జరిగింద న్నారు. అకాల వర్షాలు కురిసే అవకా శం ఉండడం తో త్వరితగతిన వడ్ల కొనుగోళ్లప్రక్రియ పూర్తిచేయాలని కేం ద్రాల నిర్వాహకు లకు సూచించా రు. రైతులను ఇబ్బం ది పెట్టకుండా దాన్యం కొనుగోళ్లు చేపట్టాల ని ఎమ్మెల్యే సతీమణి కాంతాకుమారి అధికారులను కోరారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ ఆర్, శేఖర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్ జూపాక ప్రవీణ్,నాయ కులు గుండాటి సందీప్ రెడ్డి, బొప్పు తిరు పతి, గుమ్ముల వెంకటేష్, కూన లక్ష్మణ్, కొమురయ్య, సెంటర్ ఇంచార్జిలు,రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో 4 పాడి గేదెలు మృతి

**-సంఘటన స్థలాన్ని సందర్శించిన అధికారులు**



చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 06 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యాపల్లెకు చెందిన పాడి గేదెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి.మంగళవారం ఉదయం గేదెలు మేతకోసం చిన్నాపూర్ గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ తీగలు తెగి కింద పడిపోవడంతో తీగలపై వెళ్తున్న చందయ్యాపల్లెకు చెందిన బియ్యాల చంద్రయ్య, గాదే లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చల్ల భూమక్కలకు సంబంధించిన 4గేదెలు మృత్యువాతపడ్డాని స్థానికులు తెలిపారు.పాడి గేదెలు మృతి చెందడం పట్ల రైతులు రోదిస్తున్నారు.విద్యుత్ శాఖ పక్షాన నష్ట పరిహారం ఇప్పించాలని భాదిత రైతులు కోరుతున్నారు.సంఘటనా స్థలాన్ని వెటర్నరీ అధికారులు తిరుపతి గౌడ్, ప్రశాంత్, విద్యుత్ జూనియర్ లైన్ మెన్ గిరి, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ లు సందర్శించారు.

## నిరుపేద యువతికి కంటి ఆపరేషన్ చేయించిన కాంగ్రెస్ నేత

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కు కృతజ్ఞతలు**

చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 06 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గ్రామానికి చెందిన గజ్జెల గంగజల (18) నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి చిన్నపటి నుండి షుగర్ వ్యాధి ఉండడంతో కంటి చూపు కోల్పోయింది.ఈ విషయాన్ని మద్దునూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శుభాష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన కంటి డాక్టర్ సంజయ్ కుమార్ తో మాట్లాడి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించారు.సమస్య చెప్పగానే ఒక్క క్షణం కూడా ఆలోచన చేయకుండా వెంటనే స్పందించి ఆమెకు ఉచిత ఆపరేషన్ చేసినందుకు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మద్దునూరు గ్రామస్థులు బుగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 06 : మండలం వెల్లుల్ల గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ సందర్శించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి రైతులు అక్కడి సమస్యలను విన్నవించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రాల్లో గన్ని సంచుల కొరతతో పాటు, లేబర్ సమస్య చాలా ఉందన్నారు.ప్రభుత్వం, అధికారులు రైతులకు సమస్యలు లేకుండా ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్. బి ఎస్ లత తో మరియు డి సి ఓ మనోజ్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, రైతులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఏసీపీ కట్ట హరిప్రసాద్




చురకలు ప్రతినిధి, హైదరాబాద్, మే 6 : ఏసీపీ కట్ట హరిప్రసాద్ తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ జీ అవార్డు 2025 అందు కున్నారు.హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఏసీపీ హరిప్రసాద్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు అధికారులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వాఖ్యలు ఆక్షేపనీయం

## -డీ టీ ఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి



ఎన్నం రాం రెడ్డి
అధ్యక్షులు



ఆవుల నరేందర్
ప్రధాన కార్యదర్శి

**జగిత్యాల ప్రతినిధి మే 06 :** ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి గ తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని డీటీఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏ.నరేందర్‌లు పేర్కొన్నారు. మంగళ వారం రాంరెడ్డి, నరేందర్ లు జగిత్యాల లో మాట్లాడుతూ ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదు న్నారు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని చెబుతూ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్‌జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్స రాలుగా పెండిరగ్‌లో ఉంచడం, 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి రిట్మెర్డ్ అయినప్పటికీ పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నా రని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యా లను మాట్లాడడం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నా యని,ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచించడం తగదన్నారు. ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవేనని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయిం దన్నారు.రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయ డానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలన్నారు. పాలకులు అడ్వర్‌టైజ్ మెంట్లు, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరికదన్నారు. ఉద్యోగులను బెధిరించి ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఉద్యోగులు న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రజల సంక్షేమానికి, హక్కులకై డిటిఎఫ్ పక్షాన నిలబడతామని రాంరెడ్డి, నరేందర్ లు స్పష్టం చేశారు.

# పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను కొనసాగించాలి

## -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6 :** కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి అయిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను కొనసాగించాలని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ హాయంలో పల్లెలు, పట్టణాల్లో పారిశుద్ధ్య పనులు క్రమబద్ధంగా జరిగేవని, నెల నెల గ్రామపంచాయితీలకు నిధులు వెచ్చించి నిరంతరం పారిశుద్ధ్యంతో పాటు గ్రామాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయినా సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. గ్రామా ల్లో సర్పంచులు లేక గ్రామ కార్యదర్శులు పని ఒత్తిడికి గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరగడం లేదని, ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని, మాజీ సీఎంకేసిఆర్ హాయంలో తెలంగాణ వికాసం వైపు ప్రయాణిస్తే ఇప్పుడు తెలంగాణ విశానం వైపు వెళ్తుందన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్రెడ్డి, మాజీ జడ్పిటిసి మహేష్, నాయకులు గంగాధర్, వొల్లెం మల్లేశం, దేవేందర్ నాయక్, ప్రవీణ్ గౌడ్, తిరుపతి, అంజన్న, వెంకటేశ్వర్రావు, కమలాకర్రావు, ఎల్లా రాజన్న, సన్నితరావు, ప్రణయ్‌తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టం పరిహారం అందజేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6 :** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం కొనుగోలు బస్తాల తరలింపు వెను వెంటనే తరలించి పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏవో ను కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఇటీవల నష్టపోయిన వరి ఎకరాకి నలభై వేలు,మామిడి కి యాభై వేలు,నువ్వులకు ఇరవై వేలు,సజ్జలకు ఇరవై వేలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేపూరి భాస్కర్, సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజారెడ్డి, రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మారెడ్డి,భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారం భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల నరసింహా రెడ్డి, ముద్దం గంగారెడ్డి, బుస మల్లేశ్, గడ్డం విజయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, రవీందర్, అనిల్, ఆకుల గంగారెడ్డి, చల్ల సురేందర్, మల్లికార్జున్, మహిత్ కుమార్, కట్ట రవిరాజలింగం ఉన్నారు.

## రామకృష్ణలో అలరించిన ఫేర్వెల్ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, మే 6 :** జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పిజి కళాశాల ఫేర్వెల్ వేడుకలు మంగళవారం వాసవి గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే అవకాశాలను అందిపుచ్చుకుంటాడని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తగిన సాధన చేస్తే భవిష్యత్తులో మంచిస్థానాల్లో స్థిరపడుతారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్నాతకోత్సవ కార్యక్రమాన్నినిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి షాకీర్ ఘన సన్మానం





**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 06 :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి నూతనంగా ఎన్నికైన టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా ,కోశాధికారి ఎస్.కె మక్సుద్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ , పోనుగాని మహేందర్, భాషెట్టి హరీశ్,ముత్యాల రమేశ్, సిరికొండ విజయసాగర్ లను ఘనంగా సన్మానించారు.

## ఇసుక స్టాక్ యార్డు ఏర్పాటు చేయాలి

### -జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఇసుక స్టాక్ యార్డును రామాలయం ధర్మశాల వద్ద ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణంతో పాటు ఇతర ప్రభుత్వ పనులకు కరీంనగర్, సిరిసిల్ల ఇసుక క్వారీల నుండి ఇసుకను సేకరించి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని, జాతీయ ఉపాధి హామీ పథకం పనులు నెపంతో కొంత మంది ప్రభుత్వఅవసరాలకు అనే ఫ్లెక్సీ తగిలించుకొని నిత్యం అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, దీనిపై రెవెన్యూ, మైనింగ్ అధికారులు విచారణ జరిపి అక్రమ ఇసుకరవాణాను ఆరికట్టాలని లేఖలో పేర్కొన్నారు.

## రెండు గ్రామాల్లో చోరీ



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్,మే 6 :** మండలంలోని వెల్లుల,రామచంద్రంపేట గ్రామాల్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెల్లుల, రామచంద్రంపేట గ్రామాలోని నాలుగు ఇండ్లలో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడగా మొత్తం మూడు ఇండ్లలో 24 వేల నగదు దొంగిలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## జువ్వాడిని సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 6 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావును ఆయన నివాసంలో మంగళవారం 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్ జాకీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావుకు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో జాఔదవ్ రాజగోపాల్, జెట్టి లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత,కొత్త కలయికతో పార్టీ పునర్నిర్మాణం జరగాలి

**-కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి ఎలల్లారెడ్డిపేట మే 06 :** పది సంవత్సరాల బిఆర్ఎస్ దుష్టదుహంకర పాలనకు ప్రజలు చరమ గీతం పాడారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.తంగళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సిరిసిల్ల తంగళ్ళపల్లి ముస్తాబాద్ బ్లాక్ 1 స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి అబ్జర్వర్లు పక్రుద్దీన్ కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాత,కొత్త కలయికతో కాంగ్రెస్పార్టీ పునర్నిర్మాణం జరగాలన్నారు. పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న వారిని కాపాడుకుంటూనే కొత్త వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఆయన వెల్లడించారు. పార్టీ పునరేకీ కరణతో పార్టీ పునర్జీవం పోసుకుంటుందని కేకే అన్నారు, వ్యక్తిగత భేదాబి ప్రాయాలకు పోకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టాం కట్టారన్నారు.రేవంత్ రెడ్డి పాదయాత్రతో ప్రజల్లో దైర్యం వచ్చిందని బీఆర్ఎస్ పార్టీని ఢీకొనే నాయకుడు వచ్చాడని రాష్ట్ర ప్రజలు నమ్మారని ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.పార్టీ పునర్నిర్మాణం జరిగే సందర్భంలో పునరేకీకరణ జరగడం సహజమన్నారు,పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు.గత బీఆర్ఎస్ హయంలో బతుకమ్మ చీరాల పేరు మీద నేతన్నలను మోసం చేసి బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారన్నారని నేతన్నలకు బకాయిలు కూడా ఇవ్వకుండా మోసం చేశారన్నారు. రాజకీయం వేరు వ్యాపారం వేరు ప్రభుత్వం వేరు,చేనేత రంగానికి సంబంధించి సుమారు రూ.250 కోట్ల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి నేతన్నలకు అండగా నిలిచిందన్నారు,నేతన్నలను అండగా ఉండి ఆదుకొనే ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుంది,కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరన్నారు, ప్రాంతీయ తత్వంతో బీఆర్ఎస్, మత తత్వంతో బీజేపీ పార్టీలు ప్రజలను ఎడమార్చే ప్రయత్నం చేస్తూ వస్తున్నాయన్నారు,దేశానికి స్వాతంత్యం తెచ్చింది,దేశ సౌర్వభౌమాధీకారాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే నన్నారు,పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి సభ్యులు నరసయ్య, రాజిరెడ్డి , ఎల్లప్ప, రాము , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరవెంకటి , సిరిసిల్ల తంగళ్ళపల్లి, ముస్తాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఎం సి చైర్మన్లు వైస్ చైర్మన్లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ మండల శాఖల పార్టీ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం**

**-కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సత్వరమే అందుబాటులోకి తీసుకొని రావాలి**

**-మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని )మే 06 : వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని వేం పాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు.మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి, రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు చేయూత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) మే 6 :** గోదావరిఖని అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిన్నారి చిట్టెటి మొక్ష్ ఆర్విక్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిన్నారి యొక్క నానమ్మ తాతయ్య సునీత-శ్రీనివాస్ రెడ్డి , తల్లిదండ్రులు విక్రమ్ రెడ్డి-సౌమ్య దంపతులు అమ్మ పరివార్ నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా ఐదు నిరుపేద కుటుంబాలకు,నెలకి సరిపడా నిత్యావసర సరుకులు, 26 కిలోల బియ్యం బ్యాగును ఒక్కొక్కరికి సుమారు 2500 రూపాయల సామాగ్రిని ఈరోజు గోదావరిఖని విట్టల్ నగర్ లోగల అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిత్య అన్నదాన సేవా కార్యక్రమాలకు వారి వంతు సహాయంగా 50 కిలోల రైస్ బ్యాగ్ ను, కిరాణా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మొక్ష్ ఆర్విక్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... చిన్నారి జన్మదిన వేడుకతో ఇలా ఎంతోమంది పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపడం వారికి ఎంతో ఆనందాన్ని కలిగించిందని అమ్మపరివార్ వారి యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అమ్మ పరివార్ సంస్థ దాత మీసాల సతీష్ కుమార్,సంస్థ నిర్వాహకులు, నాగరాజు, సిబ్బందికరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గొల్లపల్లి హైస్కూల్

**-అభినందించిన ఎంఇవో కృష్ణ హరి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 06 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల స్థాయిలో రెండవ స్థానం పొంది ,ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి కృష్ణ హరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను ఆయన అభినందించారు.శుభ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల గొల్లపల్లి విద్యార్థులు పి. ప్రణవి 564 ,ఎం. స్వేచ్ఛ 538 ,ఏ. మధుశాలిని 533 ,టి. శ్రీవాణి 525 ,జి. రిచిత 524, కె. శ్రీజ 523, ఏ. అక్షిత 523 ,పి .ప్రణీత 514 ,వి. కృష్ణవేణి 509, ఎన్. రుచిత 504 లను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీ జి. కృష్ణ హరి గారు బొకేలతో విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ముందు ముందు బాగా చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల కలను నెరవేర్చాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో 97%తో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినందుకు,మండల స్థాయిలో రెండవ స్థానం పొందినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.మురళీధర్ ,ఉపాధ్యాయులు శ్రీ సిహెచ్. రత్నాకర్ , శ్రీ డి .సంజీవ్ కుమార్ ,శ్రీ ఎస్ .దేవయ్య పాల్గొన్నారు.

## సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**-యువతకు ప్రాధాన్యం :మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 06 :** సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.మంగళవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా బ్లాక్, మండల పార్టీ అధ్యక్ష పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.పదవుల భర్తీలో అన్ని కులాలను పరిగణలోకి తీసుకొని సమతుల్యత పాటిస్తామని, నియాకమాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం అందరు కష్టపడి పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు నామిండ్ల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్ (తిమ్మాపూర్ ), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్యగౌడ్ (శంకరపట్నం),ముస్కుఉపేందర్రెడ్డి(గన్నేరువరం),ముక్కిసరత్నాకర్ రెడ్డి(బెజ్జంకి), కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ఇల్లంతకుంట),బెజ్జంకిమండలపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పోతరవేణి పోచయ్య ముదిరాజ్,మానకొండూర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, వైస్ చైర్మన్లు తిరుమల్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం దేవేంద్ర (మానకొండూర్),జ్యోతి (ఇల్లంతకుంట), పార్టీ నాయకులు పసుల వెంకట్, గుడిసె అయిలయ్య యాదవ్, లింగాల మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అట్ల అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, ఆశిక్ పాషా, కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునిల్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కోంద్ర సురేష్, కనకం అశోక్, పెంచాల రాజయ్య, కనకం కుమార్, బుర్ర శ్రీకాంత్,అక్కరవేణి రమేశ్, బండి మల్లేశం, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీ, మాడ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**-సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి**
**-అధైర్యపడొద్దు అండగా ఉంటామని మామిడి రైతు మల్లయ్యను ఓదార్చిన సీపీఐ నాయకులు**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 06 :** మండలంలో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి,గాగిరెడ్డిపల్లి గ్రామాలలో చెన్నవేణి మల్లయ్య అనే రైతు మామిడి తోటను,ఇందుర్తి గ్రామంలో చింతపూల నరేందర్ 15ఎకరాల వరి పంటను, సుందరగిరిలోని గంగు కుమార్ కు చెందిన ఇంటి రేకుల షెడ్డు కూలిపోయిన దాన్ని సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు .ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండలంలో ఈదురుగాలు,వడగండ్ల వానల వల్ల రైతుల పంటలు,తోటల పండ్లు,కాయలు నేలకొరిగి పోవడం మూలంగా అపారమైన నష్టం వాటిల్లిందని,ఎంతో కష్టపడి రైతులు పంటలను కాపాడు కుంటే అకాల వర్షం కురిసి అనేక మంది రైతులకు పంటల నష్టం కలిగిందనీ,వరి ధాన్యం తూకం వేసి తరలించడంలో సెంటర్ నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని, యుద్ధ ప్రాతిపదికన తరలించాలని చెప్పారు.ఈదురు గాలులకు మామిడి తోటలకు ఉన్న కాయలు, పండ్లు నేల రాలయని దానివల్ల కూడా చాలా మంది రైతులు నష్టపోయారని ,రాలిన కాయలు,పండ్లు అమ్మితే సరైన ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ,ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న మామిడి తోటలకు,మొక్కజొన్న కు,తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు, వ్యవసాయ అధికారులచే పంటలను, మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఎకరా మామిడి తోటకు 50వేలు,మొక్కజొన్న పంటకు 40వేలు వడ్లకు తగిన నష్టపరిహారం అందించాలని లక్ష్మారెడ్డి కోరారు.పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి గోలీ బాపు రెడ్డి,సుందరగిరి, గాగిరెడ్డి పల్లె గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు,మంద ఎల్లయ్య,మాజీ కార్యదర్శి తాళ్ళపెల్లి చంద్రయ్య,గందె కొమురయ్య,బుర్ర రాజయ్య గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తాటికల్లా తమాషా

**- పెరిగిన మద్యం ధరలు ప్రత్యామ్నాయంగా కల్లు**
**- పెళ్లి ఫంక్షన్ బర్త్ డే కార్యక్రమం ఏదైనా కల్లువైపే మోజు**
**- రసాయనాల మద్యం వద్దు సహజ సురమే ముద్దు అంటున్న మద్యం ప్రియులు**



**చురకలు విలేకరి,ముస్తాబాద్,మే 06 :** ముస్తాబాద్ మండలంలోని చాలా గ్రామాలు తెల్లకల్లుకు ఫేమస్.ఊరికో చోట తాటివనం కనిపిస్తుంది.ఎక్కడెక్కడి నుంచో ఇక్కడ కల్లు తాగేందుకు బంధువుల ఇళ్లకు వస్తుంటారు. ముస్తాబాద్ మండల కేంద్రానికి ఆనుకుని తెర్లమద్ది,బటన్ తాళ్ల,పోతుగల్, మద్దికుంట,చికోడ్ గ్రామాలు తెల్లకల్లుకు ఫేమస్ యే కాకుండా ఆ గ్రామాలల్లో తెల్లకల్లు విస్తృతంగా లభిస్తుంది. మండలంలలో కల్తీలేని కల్లు దొరుకు తుందనే నమ్మకం ఉంది.పలువురు కల్లు ప్రేమికులు పేరున్న గీత కార్మికులతో దోస్తానా చేసి,వారికి బ్రాందీ, బీర్లు తాగించి,నచ్చిన కల్లు తాగడం కనిపిస్తుం టుంది.ఆదివారాలు వచ్చాయంటే చాలు తాటి వనాలు కల్లు ప్రియులతో కళకళలాడుతుంటాయి. వేసవి కాలం సెలవులు కావడంతో మండలం లోని గ్రామాలలో ఏ తాళ్లళ్ల చూసినా జాతర లెక్కే కనిపిస్తుంది. పొద్దుగూట్లె పద్దంకనే మండువల దగ్గర సందడి తగ్గుతంది. బయట దొరికే బ్రాందీ,విస్కీ,బీరు కన్నా ధర తక్కువ కావడం,మద్యం దుకాణాల్లో ఎన్ని రకాల బ్రాందీ, విస్కీ, బీరు అందుబాటులో ఉన్నా.. తాటిచెట్ల నుంచి సహజ సిద్ధంగా లభించే కల్లును తాగేందుకు మెజార్టీ ప్రజలు ఇష్టపడు తున్నారు. హైదరాబాద్, సిద్దిపేట, కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్ పట్టణాల నుంచి ఫోన్ల ద్వారా గౌడ కులస్తులకు ఆర్డర్లు ఇచ్చి మరీ కల్లు తాగేందుకు వస్తున్నారంటే అతిశయోక్తి కాదు.ఇక పండుగలు,పెండ్లిళ్లు,ఇతర ఫంక్షన్లు ఉన్నప్పుడు, ఆదివారం, సెలవురోజుల్లో తాటివనాలు కిటకిటలాడుతున్నాయి. బర్త్డే పార్టీలు, ఫ్రెషర్స్డే రోజైతే వనంలో ఉన్న కల్లు మొత్తం తమకే పోయాలని యువత ముందుగానే డబ్బులు అడ్వాన్స్గా ఇవ్వడం కనిపిస్తోంది.వివిధ పట్టణాల్లో ఉన్న వారు తమ బంధు మిత్రులను తాళ్లకు వెంటబెట్టుకొని వెళ్లడం, కల్లు రుచిచూపించడం ఇటీవల కాలంలో పెరిగింది.కల్లు ప్రియులు, గీతకార్మికులు తాటిచెట్లకు చిత్ర విచిత్ర పేర్లు పెట్టి మరీ, వాటి కల్లును తాగేం దుకు ఇష్టపడుతారు.కల్లు ప్రియులు, గీతకార్మికులు తాటిచెట్లకు చిత్ర విచిత్ర పేర్లు పెట్టి మరీ, వాటి కల్లును తాగేం దుకు ఇష్టపడుతారు.ఇందులో సినిమా హీరో హీరోయిన్లు, రాజకీయనాయకులు, చేపల పేర్లు ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఒకప్పుడు తాటి చెట్టుకు ఎవరైనా తా ము అనుకున్న పేరు పెడితే గౌడ పెద్ద మనుషులకు పార్టీ ఇ చ్చే సంప్రదాయం ఉండేది. తాటిచెట్ల పంపంకం సమయం లో చెట్టుకు పేరు పెట్టి, చెట్ల వివరాలు రాసే బుక్లో నమోదు చేసేవారు. ఈ విచిత్రమైన పేర్లున్న తాటికల్లుకోసం కొందరు పడిచచ్చేవారు."అబ్బా రోజా కల్లు ఏముందిరా.."అంటూ లొట్టలేసు కుంటూ తాగుతున్నారు.

# భారత్ పాకిస్తాన్ల మధ్య యుద్ధ వాతావరణం

**-ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 6 :** ఏప్రిల్ 22న పహేల్ గంలో తీవ్రవాదుల దాడి జరిగిన తర్వాత ఇటు భారతదేశం అటు పాకిస్తాన్ ల మధ్య ఒక యుద్ధ వాతావరణం ఏర్పడ్డదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.మంగళవారం ప్రజామిత్ర కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు .ఏప్రిల్ 24 న హెూం మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో జూన్ 2014 నుండి మే 2024 వరకు జరిగిన ఉగ్రవాద సంఘటనల వివరాలు ఇవ్వడం జరిగిందన్నారు.1643 ఉగ్ర వాద సంఘటనలు సంభవించాయ న్నారు.1925 సొరబాటు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు.726 ప్రయత్నాలు సఫలం అయినాయి, ఉగ్రవాద దాడుల్లో 576 మంది భద్రత దళ సిబ్బంది మర ణించారు.ఇలాంటి చర్యలు పాకిస్తాన్ అనే దేశం 1947లో భారత దేశం నుంచి విడి పోయిన వ్పటి నుంచి ఇప్పటివరకు ఇలాంటి చర్యలకు పాల్పడుతూనే ఉంద న్నారు. పాకిస్తాన్ ఒక ఉగ్రవాద ఎగుమతి దేశంగా మారిపో యింది అన్నారు. కొన్ని వందల ఉగ్రవాద శిక్షణ కేంద్రాలను నడిపిస్తుం దని ఆరో పించారు. భారతదేశాన్ని అస్థిరపరచడా నికి కొన్ని అంతర్జాతీయ శక్తులు, మరికొన్ని దేశాలు పాకిస్తాన్ కు అండ దండలు సమ కురుస్తున్నయ న్నారు. పాకిస్తాన్ దేశానికి ఉన్న అంతర్గ త సమస్యల నుండి వాళ్ళ ప్రజలను దృష్టిని మళ్లించడానికి భారతదేశ మీద పడి ఏడుస్తుందని అన్నారు. ఒక మాజీ ప్రధానమంత్రి బెనజీర్ భుట్టో ను చంపి వేశారు, ఇంకో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లో పెట్టారు ఇది ఆ దేశ రాజకీయ పరిస్థితి అన్నారు. ఇది 140 కోట్ల భారత ప్రజలు, భారత ప్రభుత్వానికి సంబంధించినటు వంటి విషయం అన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాము అన్ని రాజకీయ సామాజిక పక్షాల ఏకాభిప్రాయం తీసుకొని పాకిస్తాన్ తీవ్రవాదంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమక్రటిక్ ఫ్రంట్ విజ్ఞప్తి చేస్తుందన్నా రు.ఈసమావేశంలో కొంపెల్లి రవీందర్, సిగిరి శ్రీధర్, బైరం రాజేందర్, గజ్జలరవీందర్ లు పాల్గొన్నారు.

## ఆర్జి 2 వర్క్ షాప్ డివైజియంగా రామ్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 6 :** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 2 లో గల ఆర్ జి వర్క్ షాప్ డి వై జి ఎం గా ఎర్రం వెంకటరామిరెడ్డి బదిలీపై వచ్చారు.ఇక్కడ డివైజిఎంగా పనిచేసిన ఎర్రన్న అడిషనల్ జి ఎం గా భూపాల్ పల్లి ఏరియా ఇంజనీర్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో శ్రీరాంపూర్ వర్క్ షాప్ లో ఎస్ ఈ గా పనిచేసిన రామ్ రెడ్డిని వర్క్ షాప్ కు బదిలీ చేస్తూ కార్పొరేట్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలుపడ్డాయి. గతంలో ఇక్కడ ఎస్ ఈ గా పనిచేసిన రామ్ రెడ్డి కార్మికులతో కలుపుగోలుగా ఉండి మళ్లీ వర్క్ షాప్ కు రావడంతో కార్మికుల్లో ఆనందాలు వెలివేరుస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు కార్మికులు ఆనందంతో ఉన్నారు. అలాగే రానున్న రామ్ రెడ్డికి ప్రభాకర్ రెడ్డి, దశరథం, మురాద్ ఖాన్ , సురేష్, రఫీ ఇజాజ్ ఖాన్, రఘు, సుధాకర్, మహేందర్, హర్షం వ్యక్తం చేశారు.

## అకాల వర్షాలు, వడగండ్ల వాన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక మే 06 :** గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన తీవ్ర గాలి దుమారానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్ట పోయారని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రజాసంఘాల నాయకులతో కలిసి మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, వీణవంక, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులను కలిసి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల పై ఆరపెట్టిన ధాన్యన్ని పరిశీలించారు.గాలి దుమారానికి రాలిపోయిన మామిడి తోటలను సందర్శించి రైతులను ఓదార్చి పంటల నష్టం వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు . నష్ట పోయిన ఇళ్ల బాధితులతో రామారావు మాట్లాడారు. ఈసందర్భంగా పోలడి రామారావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట గాలి దుమారానికి నేల కొరిగి తీవ్ర నష్టాన్ని కలిగించిందని, కళ్ళాల్లో ఉన్న ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయి పోయిందని, మామిడి కాయలు రాలి పోయి అన్నదాతల ఆక్రందనలతో తీవ్రంగా మనోవేదనకు గురి చేయడం బాధాకరమన్నారు.ప్రభుత్వం తక్షణం స్పందించి వ్యవసాయాధికారును, రెవెన్యూ అధికారులను క్షేత్ర స్థాయికి దింపి పంట నష్టం వివరాలను సేకరించి గ్రామాన్ని యూనిట్ గా పరిగణించి 48 గంటల్లో నష్టపోయిన రైతులకు నష్టరిహారం అందించాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**-ఈ నెల 8 నుంచి 16 వరకు సాగే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్న మంత్రి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 6 :** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే జిల్లాలోనే పురాతన ఆలయమైన సుందర గిరి గ్రామంలోని శ్రీ వెంకటే శ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాల గోడ పత్రికను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ ను కలిసి ఆలయ నిర్వహణా ధికారి రాజ్ కుమార్ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడ పత్రికను మంత్రి పొన్నం ఆవిష్కరించారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు విశేష సంఖ్యలో హాజరు కావాలని పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత, రాష్ట్ర హౌస్ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ జీల సంపత్ పాల్గొన్నారు.

# మెట్ పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకరావాలి

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 6 :** రాష్ట్రంలో మెట్పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకరావాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆస్తిపన్ను వసూళ్లలో భాగంగా మెట్పల్లి మున్సిపాలిటి ఉత్తమ ప్రతిభ కనబర్చి 90 శాతం పన్నులు వసూలు చేయడంతో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ (సిడిఎంఏ) ద్వారా మెట్పల్లి మున్సిపాలిటీకి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ టి.మోహన్. బిల్ కలెక్టర్లు.సిబ్బందిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకరావాలని, రానున్న రోజుల్లో కూడా మెట్పల్లి మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్లతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డిఈఈ నాగేశ్వర్రావు, టిపివో రాజేంద్రప్రసాద్, ఆర్వో మీర్జా ఆజ్మతుల్లా బేగ్, టిఎంసి శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6 :** విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని నోడల్ ఆఫీసర్ , చీఫ్ ఇంజనీర్ సిఈ ఐపీసీ- ఆర్ఏసి వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన జగిత్యాల సర్కిల్ పరిధిలోనీ విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థ నిర్వహిస్తున్న భద్రత వారోత్సవాలను ఉద్దేశించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రామాణికలు వివరించారు. జగిత్యాల జిల్లాను విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి సమిష్టి కృషి అవసరమని, ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని , నిరంతర శిక్షణ , భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జిల్లా సూపరింటెండ్ ఇంజనీర్ సాలియా నాయక్ , సేఫ్టీ ఆఫీసర్, డి.ఈ టెక్నికల్ గంగారాం, డిఈ జగిత్యాల రాజిరెడ్డి , డీ.ఈ ఏం ఆర్టి రవీందర్, ఎస్. ఏ.ఓ తిరుపతి , ఏడీఈలు, ఏఈలు, ఏఓ, ఏఏఓ, జగిత్యాల డివిజన్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా సాగుతున్న నరసింహ నవరాత్రి ఉత్సవాలు

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 6:** ధర్మపురి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో శ్రీ నృసింహనవరా త్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 4వ రోజు ఉదయం పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో మరియు రుద్రాభిషేకము సామవేదపారాయణంతో అభిషేక పూజలు మరియు వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల స్థాపిత దేవతా పూజలు, సహస్ర వరుణ కలశ స్థాపన పూజలు, స్థాపిత దేవత హెూమాలు మరియు లక్ష్మీనరసింహ మూలమంత్ర హెూమాలు, వరుణ మూలమంత్ర హెూమాలు మరియు రుద్ర హెూమాలు





తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రములో దేవస్థాన కార్యనిర్వ హణాధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులపురం మహేందర్, వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, పవన్ కుమార్, మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్,ఎస్.గణేష్, ఎస్.తిరుపతి, వి. సౌజన్య నరేందర్, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య, అర్చకులు నంబి నర్సింహమూర్తి, నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, సముద్రాల వంశీ, చక్రపాణి కిరణ్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 6 :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్ సందర్శించారు. ఈ మేరకు అక్కడ ఉన్న రైతులు పలు సమస్యలతో పాటు గన్ని సంచుల కొరత, లేబర్ సమస్య ఎక్కువగా ఉందని తెలుపడంతో వెంటనే ఎమ్మెల్యే సంజయ్ రైతుల సమస్యల గురించి అడిషనల్ కలెక్టర్ లత మరియు డిసిఓ మనోజ్ తో మాట్లాడుతూ రైతులకు ధాన్యం కేంద్రాల్లో సమస్యలు లేకుండా ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి రైతులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో మాజీ మంత్రి పూజలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 6 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.ప్రధాన ఆలయం తో పాటు అన్ని అనుబంధ ఆలయాలు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రం కప్పి చిత్రపటం అందించారు. పట్టణంలో శ్రీ నాగమయ్య ఆలయ పునః ప్రారంభ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ పాల్గొని పూజలు జరిపారు. ఆయన వెంట బారాస నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ నాయకులు ఇందారపు రామయ్య,అక్కినపల్లి సునీల్ సంగి శేఖర్ తదితరులున్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్‌కు వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 6 :** జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని డబుల్ బెడ్ రూమ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ స్పందన కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్య అలాగే ఉందని, రోడ్లు త్వరగా పూర్తి చేయాలని, స్ట్రీట్ లైట్ లేక రాత్రి బయటకు వెళ్లడానికి కాలనీ వాసులు భయపడుతున్నారని, వైకుంఠధామం కోసం స్థలం చూపెట్టాలని స్కూల్స్, బస్తీ దవాఖాన త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

## మెట్‌పల్లి నుండి ఖానాపూర్ దారి అస్థవ్యస్థం

**-నాసిరకం బ్రిడ్జి నిర్మాణంతో భయాందోళనలో వాహనదారులు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 6:** నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే మెట్ పల్లి నుంచి ఖానాపూర్ వెళ్లే రహదారి అస్థవ్యస్థంగా తయారైంది. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట-ఓబులాపూర్ గ్రామాల మధ్య నిర్మించిన బ్రిడ్జి నాసిరకంగా నిర్మించడంతో చువ్వలు బయటకు వచ్చి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల సరిహద్దులను కలిపే ఈ బ్రిడ్జి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడం, అధికారుల నిర్లక్ష్యంతో వాహనారులతో ఈ రహదారిపై వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి బ్రిడ్జి మరమ్మతులు చేపట్టాలని వాహనారులు కోరుతున్నారు.

# పంట మార్పిడి విధానం పాటించాలి

**-సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి**
**-"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 6 :** రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం కొత్తపల్లి మండలం బద్దిపల్లి రైతు వేదికలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యూరియా విరివిగా వాడడం వల్ల భవిష్యత్ తరాలకు నేల పనికిరాకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. వీలైనంత తక్కువగా రసాయనాలను వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల దిగుబడిలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. దుక్కి దున్నడం నుండి పంట కోత వరకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నాసిరకం, ఎరువులు పురుగు మందులు వాడకం వల్ల రైతు నష్టపోయే అవకాశం ఉందని, డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తెలిపారు. లాభాలు సాధించడంలో, నేల స్వభావాన్ని తిరిగి పొందడంలో పంట మార్పిడి విధానం ఉత్తమమైనదని అన్నారు. వరికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా చిరుధాన్యాలు, పండ్లు, పూల మొక్కలు, కూరగాయల పెంపకం వంటి వాటిని సాగు చేయాలని, తద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా విపరీతమైన కాలుష్యంతో పాటు వృక్ష సంపదకు వాటిల్లుతోందని వివరించారు. చెట్లను కాపాడాలన్నారు. అనంతరం సాగు విధానానికి అవలంబించవలసిన పద్ధతులపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, శాస్త్రవేత్తలు ఉషారాణి, మధుకర్ రావు, శ్రావణి, విద్యా భాస్కర్, మదన్మోహన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ పోటీల్లో తెలంగాణ పోలీసుల సత్తా

**చురకలు ప్రతినిధి, హైదరాబాద్, మే 6 :** ఆలిండియా పోలీసు బ్యాడ్మింటన్ క్లస్టర్ 2024-25 పోటీలు కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ఉన్న రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఈ పోటీల్లో తెలంగాణ పోలీసు జట్టు టేబుల్ టెన్నిస్ లో కాంస్య పతకాలు సాధించింది. టేబుల్ టెన్నిస్ డబుల్స్ లో వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్, సైబరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఆర్.కళింగరావు జట్టు కాంస్య పతకం సాధించింది. మిక్స్డ్ డబుల్స్లో కరీం నగర్ ఏసీపీ మాధవి, సీఐడీ ఏసీపీ సీతారెడ్డి రజత పతకం సాధించారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలకు చెందిన పోలీసులు టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్లో పోటీ పడుతున్నారు. ఈ నెల 11న ప్రారంభమైన ఫస్ట్ ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ క్లస్టర్ పోటీల్లో టేబుల్ టెన్నిస్ తెలంగాణ పోలీసులు అద్భుత ప్రదర్శన కనబర్చారు. తెలంగాణ పోలీసులు రజత, కాంస్య పతకాలు సాధించి పెట్టడంతో తెలంగాణ పోలీసు కీర్తి దేశవ్యాప్తంగా కనిపించింది. పోటీల్లో నేషనల్ సెక్యూరిటీ గార్డ్, ఐబీ, సీఐఎస్ఎఫ్ పోలీసులు కూడా పాల్గొన్నారు.



# విద్యార్థులు, యువత పుస్తక పఠనం అలవర్చుకోవాలి

**-తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 6 :** విద్యార్థులు, యువతరం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, తద్వారా జ్ఞానం పెంపొందుతుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. రామడుగు మండలం వెధిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ జీవితాన్ని చక్కగా మలుచుకునేందుకు పుస్తకం ఉపకరిస్తుందని అన్నారు. ఆడ పిల్లలు, మహిళలకు ఎటువంటి ఆపద వచ్చినా కుటుంబ సభ్యురాలిగా సాయం చేస్తానని తెలిపారు. వెదిర సహా రామడుగు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పుస్తకాలు సమాజం పట్ల అవగాహనను, జ్ఞానాన్ని పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తక పఠనానికి ప్రత్యేక గదులు కేటాయిస్తున్నామని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అందరూ అలవర్చుకోవాలని, చెడు దుష్పరిణామాలను పుస్తకపఠనంతో దూరం చేయవచ్చని అన్నారు. నిత్యం పుస్తక పఠనంతో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అనంతరం వెదిర గ్రామానికి చెందిన కోరుకొండ పల్లవి, ప్రణీతలు ఇంటర్ లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో వారిని సన్మానించారు. లైబ్రరీ ఏర్పాటు చేసిన కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ వేణు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, ప్రధానోపాధ్యాయులు రాజమౌళి పాల్గొన్నారు.

**కేరళ విద్యార్థినికి అభినందనలు**

తొమ్మిదవ తరగతి చదువుతున్న కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణ సతీష్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. అందరికీ పుస్తకాలు అందాలన్న ఆలోచనతో చిన్న వయసులోనే ఇప్పటికి వివిధ ప్రాంతాల్లో 21 లైబ్రరీలు ఏర్పాటు చేశారని, 22వ లైబ్రరీని వెదిర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 6 :** జగిత్యాల పట్టణంలోని 1వ వార్డులో 10 లక్షలతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 06 :** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామంలో మంగళవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. తన వెంట జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నాల తిరుపతిరెడ్డి, బుగ్గారెడ్డి, సల్ల సత్యం రెడ్డి, నంది నరేష్, రావుల గాల్ రెడ్డి,మాలోత్ సాయి కిరణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

**పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి అభినందించిన బండి సంజయ్**

ఎల్లారెడ్డిపేట మండలం బండపల్లి గ్రామానికి ఓ కార్యక్రమంలో భాగంగా వెళ్లిన సందర్భంగా కేంద్రం మంత్రి బండి సంజయ్ ని కలిసి నమస్కారం తెలుపుకున్న పారిశుద్ధ కార్మికులకు బండి సంజయ్ శాలువా కప్పి వారిని అభినందించారు, ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు,

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలి

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), మే 06 :** ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలని లిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు .జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ, అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూ.డి.ఐ.డి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూ.డి.ఐ.డి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూ.డి.ఐ.డి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూ.డి.ఐ.డి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. యు డి ఐ డి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారుఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.